అభివృద్ధి పనులు ఆరు నెలల్లో పూర్తి చేస్తాం

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- నల్లగొండ పట్టణం, కనగల్, తిప్పర్తి మండలాల్లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన


నల్లగొండ పట్టణం సాగర్ రోడ్డులో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి


నల్లగొండలో అన్నపూర్ణ క్యాంటిన్ ప్రారంభించి భోజనం వడ్డిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అదనపు కలెక్టర్, మున్సిపల్ చైర్మన్


తిప్పర్తి మండలం రామలింగాలగూడెంలో అభిషేకం చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి


తిప్పర్తి మండలంలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి


కనగల్: పగిడిమర్రిలో మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే తన ధ్యేయమని, సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, ట్యాంక్ నిర్మాణ పనులు ఆరు నెలల్లో పూర్తి చేస్తామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని డీవీకే రోడ్‌లో రూ.323 కోట్లతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, సీసీ రోడ్లు, తాగునీటి ట్యాంకు పనుల శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిమగిరి కాలనీ, అసద్ నగర్, గోకుల్ నగర్, హౌసింగ్ బోర్డ్, ముత్యాలమ్మ కాలనీ, నీలగిరి కాలనీ, రెడ్డి కాలనీ, అక్కలాయిగూడెంలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మించడంతోపాటు సీసీ రోడ్లు వేయనున్నట్లు తెలిపారు. శివారు ప్రాంతంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చేసేందుకు ట్యాంక్ నిర్మాణం చేపడుతున్నామన్నారు. హౌసింగ్ బోర్డు కాలనీ తానే కట్టించానని, దాని పక్కనే ఉన్న 50 ఎకరాల విస్తీర్ణంలో పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు. నల్లగొండ పట్టణంలో బైపాస్ రోడ్డు నిర్మాణానికి కేంద్రం నుంచి రూ.700 కోట్లు తీసుకొచ్చానని, త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామన్నారు. యువత కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ప్రజారోగ్య శాఖ ఎస్ఈ కందుకూరి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, ఈఈ రాములు, కౌన్సిలర్లు జూలకంటి ధనలక్ష్మి, ప్రదీప్‌నాయక్, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పేదల కడుపు నింపడమే ప్రభుత్వ ధ్యేయం

పేద ప్రజల కడుపు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నల్లగొండ పట్టణంలోని డీవీకే రోడ్డులో కోమటిరెడ్డి ప్రతీక్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల వద్ద మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్మించిన అన్నపూర్ణ క్యాంటిన్‌ను శుక్రవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిరోజు వివిధ ప్రాంతాల నుంచి నల్లగొండకు వచ్చే వారితోపాటు 5000 మంది వరకు ఐదు రూపాయలకే అన్నపూర్ణ క్యాంటిన్ ద్వారా భోజనం అందిస్తామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో కూడా క్యాంటిన్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాబోయే ఆరు నెలల కాలంలో నల్లగొండ పట్టణంలో 25 వేల మంది వరకు అన్నపూర్ణ క్యాంటిన్ల ద్వారా ఐదు రూపాయలకు భోజనం అందించేందుకు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు జులకంటి ధనలక్ష్మి శ్రీనివాస్, కర్నాటి కరుణాకర్‌రెడ్డి, మాతంగి సత్యనారాయణ, ఇంతియాజ్, సమీ, బోయినపల్లి శ్రీనివాస్, కేసాని వేణుగోపాల్‌రెడ్డి, ప్రదీప్ నాయక్, పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నల్లగొండటౌన్: వైఎంసీఏ ఆధ్వర్యంలో క్లాక్‌టవర్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవిలో పాదచారులకు, వాహనదారులకు ఈ చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఎండలు పెరుగుతున్నందున మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేయడానికి దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, సెంటినరీ సెల్ఫ్ సపోర్టింగ్ బాప్టిసు చర్చి అధ్యక్షుడు టీఎస్ క్రిస్టోఫర్, ఆలిండియా పొలిటికల్ సెక్రటరీ పసల శౌరయ్య, ప్రిన్స్ బేకరి యజమాని, చలివేంద్రం దాత ఎ.జయపాల్ నాడర్, టీఎస్.విలియమ్స్, ప్రాన్సిస్ మారడోనా, టి.ఎలిషా, ఎ.ఆశయ, బెట్టి, రొయ్య కిరణ్‌కుమార్, ఫసతలీబాబా పాల్గొన్నారు.

ఛాయాసోమేశ్వరాలయానికి యునెస్కో గుర్తింపు తీసుకొచ్చేందుకు కృషి

రామగిరి(నల్లగొండ): సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో చర్చించి పానగల్లు ఛాయా సోమేశ్వరాలయానికి యునెస్కో గుర్తింపు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మహా శివరాత్రి సందర్భంగా పానగల్లు పచ్చల, ఛాయా సోమేశ్వరాలయాలను మంత్రి దర్శించుకుని అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఛాయా సోమేశ్వరాలయం మహత్యం తెలుసుకునేందుకు అనేక మంది దేశ విదేశాల ఆర్కియాలజిస్టులు పరిశోధనలు చేశారన్నారు. ఈ నెల 11వ తేదీన భద్రాచలంలో సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నామన్నారు. అనంతరం చిన్నారులతో కలిసి కోలాటం వేసి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లింక్ రోడ్లు పూర్తి చేయిస్తా

తిప్పర్తి మండలంలోని లింక్ రోడ్లన్నీ బీటీ రోడ్లుగా మారుస్తానని రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తిప్పర్తి మండలంలోని మామిడాలలో రూ.44.76 కోట్లతో నకిరేకల్-వజీరాబాద్ రోడ్డు వెడల్పు, ఇండ్లూరులో రూ.26.50 కోట్ల నిధులతో పానగల్లు-నకిరేకల్ రోడ్డు విస్తరణ, మామిడాలలో రూ.20 లక్షలతో సీసీ రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ మామిడాల నుంచి వయా యాపలగూడెం ఆగామోత్కూరు వరకు బీటీ రోడ్డు, ఎల్లమ్మగూడెం నుంచి చందుపట్ల వరకు బీటీ రోడ్డు, ఎల్లమ్మగూడెం నుంచి చెర్కుపల్లి వరకు త్వరలో బీటీ రోడ్లు వేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి, ఎంపీపీ నాగులంచ విజయలక్ష్మిలింగారావు, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, జూకూరి రమేష్, ఎంపీటీసీ కొత్తపల్లి సిరివెన్నెల ఈదయ్య, పాదూరి శ్రీనివాస్‌రెడ్డి, బొల్లెద్దు నాగరాణిఅంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

భక్త మార్కండేయస్వామి ఆలయంలో మంత్రి పూజలు

తిప్పర్తి మండలంలోని రామలింగాలగూడెంలో గల భక్త మార్కండేయ స్వామి ఆలయం, మామిడాల శంభులింగేశ్వర స్వామి ఆలయాల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంభులింగేశ్వరస్వామి ఆలయ నిర్మాణం పూర్తి చేయడానికి రూ.3 లక్షలు ఇస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అనూషనాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ ముత్తినేని శ్రీదేవిశ్యాంసుందర్, ఆలయ చైర్మన్ వనపర్తి బాబు, అర్చకుడు రామకృష్ణశర్మ పాల్గొన్నారు.

రైతులకు రెండు పంటలకు నీరందిస్తాం

కనగల్: ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గాన్ని రెండేళ్లలో పూర్తిచేసి రైతులకు రెండు పంటలకు నీరందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రూ.46 కోట్ల వ్యయంతో దోరెపల్లి స్టేజి నుంచి కురంపల్లి వరకు రోడ్డు విస్తరణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనులకు సంబంధించిన టెండర్లు పూర్తయ్యాయని, రేపటి నుంచి పనులు ప్రారంభం అవుతాయన్నారు. అదేవిధంగా కొత్తపల్లి నుంచి పగిడిమర్రి వరకు రూ.30 కోట్ల వ్యయంతో రోడ్డు పనులు మొదలు పెట్టిస్తానన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న లింక్‌రోడ్లను బీటీ రోడ్లుగా మారుస్తానన్నారు. ప్రతి గ్రామంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. రేగట్టె-కురంపల్లి మధ్య, దోరెపల్లిలో విద్యుత్ సబ్‌స్టేషన్‌లను ఏర్పాటు చేయిస్తానన్నారు. ఐదుమార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన నల్లగొండ నియోజకవర్గ ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. ఎంపీపీ కరీంపాష, జెడ్పీటీసీ వెంకటేశం, మాజీ జెడ్పీటీసీ మందడి రాంచంద్రారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి, గుండెబోయిన భిక్షం, దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, భారత వెంకటేశం, గోలి నర్సిరెడ్డి, కోయగూర అంజిరెడ్డి,కేసాని వెంకట్‌రెడ్డి, గోలి జగాల్‌రెడ్డి, రాజిరెడ్డి, సుంకిరెడ్డి రవీందర్‌రెడ్డి, బోగరి రాంబాబు, దేప నరేందర్‌రెడ్డి, ఏమిరెడ్డి భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

శ్రీపార్వతీ శంభులింగేశ్వర బ్రహ్మోత్సవాలు ప్రారంభం

శాలిగౌరారం: మండలంలోని వల్లాల గ్రామంలో శ్రీపార్వతీ శంభులింగేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ నెల 16 వరకు బ్రహ్మోతవాల జరగనున్నాయి. శుక్రవారం మహన్యాపూర్వక రుద్రాభిషేకములు, షాలాప్రవేశం, అంకురారోపణం, ధ్వజారోహణం, బసవముద్ద కార్యక్రమాలు నిర్వహించారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు


వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

కనగల్ : మండల పరిధిలోని జి.యడవల్లి ఉన్నత పాఠశాలలో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కనగల్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరం, యోగా, కెరియర్ గైడెన్స్, గ్రామంలో ప్రభుత్వ కొలువులు సాధించిన వారికి సన్మానంతోపాటు ఉమెన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. లయన్స్ క్లబ్ గవర్నర్ సీహెచ్ వి శివప్రసాద్, జిల్లా లయన్స్ క్లబ్ పెద్దలు గడ్డం అనూప్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, ప్రెసిడెంట్ నర్సింగ్ లక్ష్మయ్యగౌడ్, సెక్రెటరీ నీలకంఠం శేఖర్, సుధాకర్ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేత


బహుమతులు అందజేస్తున్న మామిడి లింగయ్య

మర్రిగూడ: మహా శివరాత్రి సందర్భంగా మండలంలోని వట్టిపల్లి గ్రామంలో వట్టిపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను శుక్రవారం నిర్వహించారు. మూడు టీంలు పాల్గొనగా గంట రాజు టీం విజేతగా నిలిచింది. గెలుపొందిన వారికి గ్రామస్తుడు మామిడి లింగయ్య బహుమతు అందజేశారు. కార్యక్రమంలో మామిడి కృష్ణ, ఎడ్ల రవి, విజేల్, సల్మాన్, అబ్బాస్, జింకల రమేష్, నరేష్, రవి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనుల్లో అధికారుల పర్యవేక్షణ కరువు


కొంపల్లి-కొండాపురం రోడ్డులో పిచ్చి మొక్కలు తొలగించకుండా పోసిన మట్టి

మునుగోడు: భారీ వాహనాల రాకపోకలతో పూర్తిగా ధ్వంసమై రాకపోకలకు ఇబ్బందిగా మారిన మండలంలోని కొంపల్లి-కొండాపురం రోడ్డుకు ఆరునెలల క్రితం మరమ్మతులు చేశారు. కానీ వెంటనే రోడ్డుకు ఇరువైపులా మట్టిపోయకపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల సంబంధిత అధికారులు రోడ్డు మరమ్మతు పనులు చేసిన కాంట్రాక్టర్‌తో రోడ్డుకు ఇరువైపులా మట్టి పోయిస్తున్నారు. కానీ రోడ్డుకు ఆనుకుని పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించకుండానే కాంట్రాక్టర్ మట్టి పోయిస్తున్నాడు. దీంతో మట్టి చదును కాకపోవడంతోపాటు ఏదైనా వాహనం రోడ్డు కిందకు దిగితే తిరిగి రోడ్డు ఎక్కేందుకు ఇబ్బంది కలుగుతోందని వాహనదారులు వాపోతున్నారు. మటిపోసే సమయంలో సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేని కారణంగానే కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా పనులు చేస్తున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని దాదాపు 5 కిలో మీటర్ల రోడ్డు పనులను నాణ్యతగా చేయించాలని వాహనదారులు కోరుతున్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు


చీకటిగూడెం ఎస్సీ కాలనీ సమీపంలో ఒక పైపు ఒరిగిన విద్యుత్ స్తంభాలు

కేతేపల్లి: మండలంలోని చీకటిగూడెం ఎస్సీ కాలనీ సమీపంలో వ్యవసాయ భూముల నుంచి వెళ్లిన 33/11కే.వీ విద్యుత్ స్తంభాలు పక్కకు ఒరిగాయి. పంట చేలల్లో వరుసగా ఉన్న నాలుగైదు స్తంభాలు పూర్తిగా ఒక పక్కకు ఒరగడంతో విద్యుత్ తీగలు కిందకు వేలాడుతున్నాయి. భారీ ఈదురు గాలులు వీచినపుడు స్తంభాలు ఎక్కడ కూలిపోతాయోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను సరిచేయాలని పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం


నల్లగొండ టూటౌన్ : ఉపాధ్యాయులు, క్రీడాకారులను సన్మానిస్తున్న క్లబ్ సభ్యులు


పారిశుధ్య కార్మికులను, మహిళలను సన్మానిస్తున్న కౌన్సిలర్


శాలిగౌరారంలో స్థానిక మహిళను సన్మానిస్తున్న పీహెచ్‌సీ సిబ్బంది

నల్లగొండ: మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం 48వ వార్డులో పనిచేస్తున్న మహిళా పారిశుధ్య కార్మికులను, ఆ వార్డులో 30 మంది మహిళలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో క్లీన్ హోం గ్రీన్ హోం ప్రోగ్రాం ఆర్గనైజర్ ఆదిమల్ల మణి రాజు, 48వ వార్డు కౌన్సిలర్ యామ కవితాదయాకర్, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయులకు సన్మానం

నల్లగొండ టూటౌన్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఛత్రపతి శివాజీ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయులు దగ్గుపాటి విమల, కవిత, కందుకూరి శైలజ, ఫుట్‌బాల్ క్రీడాకారులు మద్ది కీర్తన, అప్పల సోనీ, మద్ది అమూల్యలను సత్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ ఫుట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర సభ్యుడు బొమ్మపాల గిరిబాబు, కోచ్ మద్ది కరుణాకర్, మధు, సైదులు, గణేశ్, రవి పాల్గొన్నారు.

శాలిగౌరారంలో..

శాలిగౌరారం: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాల్లో స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మహిళలను సన్మానించారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో స్థానిక మహిళలను వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించారు.

మోదీతోనే అన్ని రంగాల్లో దేశాభివృద్ధి సాధ్యం


కొండకిందిగూడెంలో ఉపాధి కూలీలలో కలిసి పనులు చేస్తున్న బూర నర్సయ్యగౌడ్

కేతేపల్లి: ప్రధాని నరేంద్రమోదీతోనే అన్ని రంగాల్లో దేశ అభివృద్ధి సాధ్యమని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ అన్నారు. కేతేపల్లి మండలంలోని గుడివాడ, ఇనుపాముల, బండపాలెం, కొండకిందిగూడెం, చెర్కుపల్లి తదితర గ్రామాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. ఆయా గ్రామాల్లో వివిధ కుల వృత్తుల వారిని, ఉపాధిహామీ పనులు చేసే కూలీలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. శివరాత్రి సందర్భంగా ఆలయాల్లో పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పార్టీ కార్యకర్తలు ప్రజలకు వివరించి బీజేపీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు అయితగోని అనిత, మండల అధ్యక్షుడు రాచకొండ గోపి, నాయకులు పిట్టల వెంకట్, బండారపు లింగస్వామి, మైల నర్సింహ్మా, తాడూరి ప్రభాకర్, నకిరెకంటి మొగిలయ్య, రాచకొండ శ్రీను, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చెర్వుగట్టు ఆలయానికి పోటెత్తిన భక్తులు

నార్కట్‌పల్లి : మహా శివరాత్రి సందర్భంగా చెర్వుగట్టులోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయానికి భక్తులు వివిధ జిల్లాల నుంచి అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. చెర్వుగట్టు, నార్కట్‌పల్లిలోని రామలింగేశ్వర స్వామి ఆలయాల్లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దొడ్ల డెయిరీ కంపెనీ ఆధ్వర్యంలో బట్టర్ మిల్క్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈఓ నవీన్‌కుమార్, అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, భగవాన్‌శర్మ, సురేష్‌శర్మ, సతీష్‌శర్మ, శ్రీకాంత్ శర్మ , శశిశర్మ, నార్కట్‌పల్లి శివాలయ చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజీ సర్పంచ్‌లు నేతగాని కృష్ణ, పుల్లెంల అచ్చాలు, నాయకులు వరాల రమేష్, రేగట్టె నవీన్‌రెడ్డి, గడుసు శశిధర్‌రెడ్డి, రేగట్టె నర్సిరెడ్డి, వడ్డే భూపాల్‌రెడ్డి, సట్టు సత్తయ్య, జేరిపోతుల భరత్, సత్తి, కిట్టు, శివ, పాల్గొన్నారు,

భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలు


మహాశివరాత్రి సందర్భంగా రామకోటి స్థూప ఆలయంలో అలంకరించిన శివలింగం


ఛాయాసోమేశ్వరాలయంలో చిన్నారులతో కలిసి కోలాటం ఆడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి


బీట్ మార్కెట్‌లోని రామకోటి స్థూప ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


ఛాయా సోమేశ్వరాలయంలో పూజలో పాల్గొన్న అదనపు కలెక్టర్


నార్కట్‌పల్లి : చెర్వుగట్టులో భక్తుల సందడి


నకిరేకల్ : శివాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం


నార్కట్‌పల్లి : అమ్మనబోలులో రథాన్ని బహూకరిస్తున్న దాత


కేతేపల్లి : శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు


మర్రిగూడ : ఇందుర్తిలో ప్రత్యేక పూజలు చేస్తున్న జెడ్పీటీసీ సురేందర్‌రెడ్డి తదితరులు


ఛాయా సోమేశ్వరాలయంలో అభిషేకం చేస్తున్న టూటౌన్ సీఐ డానియల్ దంపతులు


ఛాయాసోమేశ్వరాలయంలో మాంగళ్యధారణ చేస్తున్న అర్చకులు


ఛాయాసోమేశ్వరాలయంలో కల్యాణం తిలకిస్తున్న భక్తులు


చిట్యాల : అభిషేకం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి


కట్టంగూర్ : పూజలు చేస్తున్న భక్తులు


మునుగోడు : పల్లకీ అందజేస్తున్న ప్రమోద్ దంపతులు


శాలిగౌరారం : చిత్తలూరు ఆలయంలో పూజలు చేస్తున్న జెడ్పీటీసీ ఎర్ర రణీల తదితరులు


కనగల్: పానుగోడు జక్కన్నగుట్ట ఆలయంలో శివపార్వతుల కల్యాణ మహోత్సవం